# 'భీమన్న సాహిత్యం అపారం'

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: డాక్టర్ బోయిభీమన్న సాహిత్యం అపారమైందని జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ అన్నారు. గురువారం పబ్లిక్‌గార్డెన్ లోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పద్మ భూషణ్ డాక్టర్ బోయిభీమన్న 103వ జయంతి జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మద్రాసులో ఆంధ్రప్రభలో పాత్రికేయుడిగా పనిచేసిన కాలంలో భీమన్నతో ఏర్పడిన అనుబంధం చివరిదాకా కొనసాగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా భీమన్న రచించిన ప్రసిద్ధమైన పాలేరు నాటకాన్ని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు ఆంగ్లంలోకి అనువాదం చేయగా, ఆ ప్రతిని రావూరి భరద్వాజ ఆవిష్కరించారు. రవీంద్రునిలాగే భీమన్న కొనఊపిరి దాకా అద్భుతమైన రచనలు చేశారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.చెల్లప్ప, ప్రముఖ పాత్రికేయుడు సతీష్‌చందర్,



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రావూరి భరద్వాజ

భీమన్న సాహిత్య నిధి ట్రస్టు అధ్యక్షురాలు, భీమన్న సతీమణి హైమావతీ భీమన్న తదితరులు ప్రసంగించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.ఆశీర్వాదం స్వాగతం పలకగా, బోయిభీమన్న సాహిత్యపీఠం కన్వీనర్ ఆచార్య కె.సంజీవరావు(శిఖామణి) పీఠం కార్యకలాపాలను నివేదిక రూపంలో సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బోయిభీమన్న లలిత సంగీత విభావరి జరిగింది.